మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :169 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 16-11-2024 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ఆక్రమణల కూల్చివేతకు ముహూర్తం ఫిక్స్..!



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లో చెరువులు, కుంటలే కాకుండా ప్రభుత్వ భూములు, ఆస్తుల పరిరక్షణపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే.. హైడ్రాను ఏర్పాటు చేసి.. ఆక్రమణలపైన బుల్డోజర్లను ప్రయోగించింది. అయితే.. హైదరాబాద్ నగవ్యాప్తంగా ఉన్న ప్రముఖ చెరువులు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న చాలా నిర్మాణాలను హైడ్రా ఇప్పటికే కూల్చివేయగా.. కొన్ని ప్రాంతాల్లోని ఆక్రమణలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కేవలం నిరుపేదలపైనే ప్రభుత్వం హైడ్రాను ప్రయోగిస్తోందని.. ఖరీదైన ప్రాంతాల్లోని బడా బాబులు నిర్మాణాల జోలికి వెళ్లట్లేదంటూ ప్రతిపక్షాలు, సామాన్య ప్రజల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఆరోపణలపై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఒక్కొక్క ప్రాంతంపై అధికారులు దృష్టి పెడుతున్నారని.. కాని కొన్ని ప్రాంతాల్లో సైలెంట్‌గా పని జరుగుతుందని.. కొద్ది రోజుల్లో అన్ని అవే బయటికొస్తాయంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఆయన వ్యాఖ్యలకు అనుగుణంగానే.. డిమాండ్ ఎక్కువగా ఉన్న ఐటీ కారిడార్, ఫ్యూటర్ సిటీ పరిధిలోని భూములపై సర్కార్ నజర్ పెట్టినట్టు తెలుస్తోంది. నగర పరిసర ప్రాంతాల్లోని ప్రభుత భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్టు తెలుస్తోంది. ఇందులో బాగంగా.. శేరిలింగంపల్లి, గండిపేట, రాజేంద్రనగర్ మండలాల్లోని ఐటీ కారిడార్, మహేశ్వరం, కందుకూరు మండలాల్లోని ఫ్యూచర్‌సిటీల ప్రాంతాల్లో సర్కార్ భూములు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది. అయితే.. ఈ ఏడాది జనవరి నుంచే ఆయా భూముల్లోని ఆక్రమణలను అధికారులు సైలెంట్‌గా తొలగిస్తున్నారు. కాగా.. ఇప్పుడు ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను అక్రమార్కుల నుంచి కాపాడేందుకు డిజిటల్ సర్వేలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే.. కొన్ని సర్కార్ భూములను అన్యాక్రాంతం చేసుకునేందుకు అక్రమార్కులు రికార్డులను కూడా మార్చేసినట్టు రెవెన్యూ అధికారులు గుర్తించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న భూముల్లో 60 శాతం నిజాం నవాబుల హయాంలో దానమిచ్చినవేనని తేలింది. వారసులు లేకపోవడంతో వాటిలో 90 శాతం ప్రభుత్వపరమయ్యాయి. ఇదే అదునుగా తీసుకున్న అక్రమార్కులు తప్పుడు రికార్డులు సృష్టించి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరైతే.. ఏకంగా నిజాం వారసుల నుంచి దానం పొందామంటూ.. పత్రాలు సృష్టించి న్యాయస్థానాలకు కూడా ఆశ్రయిస్తున్నారు.

## లగచర్ల ఘటన ఆ పార్టీ కుట్రే..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: లగచర్ల ఘటన బీఆర్ఎస్ పార్టీ కుట్రేనని , మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందులూ ఉన్నా రైతులకు ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి తమకు అప్పగించారని విమర్శించారు. అయినా తాము నిధులు సమకూర్చుకుంటున్నామని చెప్పారు. హరీష్ రావు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఈరోజు(శుక్రవారం) గాంధీభవన్‌లో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'సన్నాలు పండించిన ప్రతీ రైతుకు బోనస్ ఇస్తాం. రైతులు ఎవరు చింతించవద్దు..అందరికీ బోనస్ ఇస్తాం. ధాన్యం సేకరించిన వారం రోజుల్లోపే రూ.500 బోనస్ ఇస్తాం.సూచనలు చేయండి కానీ దుష్ప్రచారం చేయకండి. ప్రభుత్వ అధికారులను తరిమి కొడతామని అగ్ర నేతలు చెప్పారు. అధికారులపై దాడి చేస్తే ఖండిచకుండా ఆహ్వానిస్తారా. కలెక్టర్ గ్రూప్ వన్ అధికారిని చంపే ప్రయత్నం జరిగిందా లేదా. ప్రజాస్వామికంగా మేము ముందుకు వెళ్తున్నాం. భయభ్రాంతులకు గురి చేస్తాం, యంత్రాంగాన్ని భయపెడతాం అంటే కరెక్టేనా. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్ర జరుగుతోంది. బీఆర్ఎస్ , బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయి" అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు విమర్శించారు.

## ఆ గైడ్ లైన్స్ మార్చండి..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం. వడ్లు ఆరపోసిన దగ్గర రైతులు ఆందోళన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు ఉండొచ్చు. రాష్ట్రంలో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఉండొచ్చు. మీ ఆధిపత్య పోరు కోసం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయొద్దు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండి..కృత్రిమ ఆందోళనతో శునకానందం పొందడం సరికాదు. సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తాం. రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలు మానుకోవాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## మూసీని పునరుజ్జీవింప చేయాల్సిందే..

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: మూసీ నదిని పునరుజ్జీవింప చేయాల్సిందేనని మేధావులు, సామాజిక వేత్తలు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే మూసీ ప్రక్షాళన అంటే ఇళ్లు కూల్చడం మాత్రమే కాదన్న విషయాన్ని ప్రభుత్వం గ్రహించాలని సూచించారు. బాధితుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాలని కోరారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'హైడ్రా కార్యకలాపాలు– మూసీ ప్రక్షాళన– బాధితులకు ప్రత్యామ్నాయం' అనే అంశంపై సీపీఐ(%జూ×%) ఆధ్వర్యంలో గురువారం సెమినార్ నిర్వహించారు. మూసీ నేటి దుస్థితికి ఒక్కరే కారణం కాదని, గత 70 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రధాన కారణమని అన్నారు. ముందస్తు ప్రణాళికలు లేకుండా హైదరాబాద్ రూపురేఖలు, భవిష్యత్తును నిర్ణయించే విధానాల అమలు వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. మూసీని, హైదరాబాద్‌ను విడదీయలేమని, హైదరాబాద్ జలవ్యవస్థ అంతా మూసీపైనే ఆధారపడి ఉందన్నారు. మూసీ ప్రక్షాళన వ్యూహాత్మకంగా చేయాలని, అలా కాకుండా ఎవరు అడ్డు వచ్చినా తొక్కుకుంటూ పోతామన్న ధోరణి సరికాదన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం(%వీూజ ఖశీంఖఅంఖతీఖఎ%) మాట్లాడుతూ.. మూసీని బాగుచేయడం అంటే కేవలం మూసీని మాత్రమే బాగు చేయడం కాదని, నదిపై ఆధారపడిన కుటుంబాలకు మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలన్నారు. ఆచార్య హరగోపాల్ మాట్లాడుతూ..



ప్రస్తుత అభివృద్ధి నమూనా పెట్టుబడిదారి వ్యవస్థ చుట్టూ తిరుగుతుందన్నారు. ఈ వ్యవస్తే నేడు ప్రభుత్వాలను ముందుండి నడిపిస్తోందన్నారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం ప్రభుత్వాన్ని నడుపుతుందన్నారు. మూసీ ప్రక్షాళనకు తాము ఇచ్చిన సలహాలను ప్రభుత్వం పట్టించుకోకుండా తొందరపాటు చర్యలు చేపట్టడంతో సమస్య జఠిలంగా మారిందన్నారు. మూసీ అభివృద్ధిపై డీపీఆర్ తయారు చేసి ప్రజల ముందు పెట్టి విస్తృతంగా చర్చించాలన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ మాట్లాడుతూ.. మూసీ అభివృద్ధికి చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నామని, అదే సమయంలో ఒక్క కుటుంబానికి అన్యాయం జరిగినా ప్రతిఘటిస్తామన్నారు. సెమినార్‌కు అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మూసీ, హైడ్రా బాధితులను అన్ని విధాల ఆదుకున్న తరువాతనే పనులు చేపట్టాలన్నారు. బాధితులు, మేధావులు, సామాజికవేత్తల నుంచి అభిప్రాయాలు సేకరించి సమగ్ర వివరాలను ఓ నివేదికను సీఎంకు అందజేస్తామని చెప్పారు. సెమినార్‌కు మూసీ నిర్వాసితులు, సామాజిక వేత్తలు, సీపీఐ నాయకులు హాజరయ్యారు.

## కాంగ్రెస్‌లోకి త్వరలో కారు పార్టీ ఎమ్మెల్యేలు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, నవంబర్ 15: కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం.

## దెబ్బతిన్న హైదరాబాద్ బ్రాండ్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: సరదాగా బయటకు వెళ్లినప్పుడు స్ట్రీట్ ఫుడ్ తినడం కామన్. వారాంతరాల్లో కొందరూ అదే పనిగా బయటకు వెళ్లి మరీ స్ట్రీడ్ ఫుడ్‌ను తింటుంటారు. వారానికి ఒక్కసారైనా బయటఫుడ్ తినాలని ఆలోచించే వారు ఎంతోమంది ఉంటారు. అలాగే బిర్యానీ, పానీపూరీ, కబాబ్స్, బర్గర్లు, షవర్మా, బజ్జీలు ఇలా ఏదైనా కనిపిస్తే చాలు లొట్టలేసుకుని మరీ తింటారు. అయితే స్ట్రీట్ ఫుడ్ అంటే భయపడేలా చేస్తున్నారు కొందరు వ్యక్తులు. వీరి నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్ బ్రాండ్ పూర్తిగా దెబ్బతింటుంది. భాగ్యనగరంలో ఫుడ్స్ సేఫ్టీపై నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సర్వే ఆందోళన కలిగిస్తోంది. ఈ సర్వేలో ఫుడ్ క్వాలిటీలో హైదరాబాద్ చివరిగా నిలిచింది. కల్తీ ఆహారంతో హైదరాబాద్ బిర్యానీ బ్రాండ్ దెబ్బతింది. సిటీలోని హోటల్స్ కనీస నాణ్యత ప్రమాణాలు పాటించట్లేదంటూ సర్వేలో వెల్లడైంది. 19 ప్రధాన

2లో

## సీఎం కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు



2లో

# దెబ్బతిన్న హైదరాబాద్ బ్రాండ్..

నగరాల్లో సర్వే నిర్వహించగా కల్తీ ఆహారంలో టాప్ ప్లేస్‌లో హైదరాబాద్ నిలిచింది. గడిచిన రెండు నెలల వ్యవధిలో 84% ఫుడ్ పాయిజన్ కేసులు భాగ్యనగరంలో నమోదయ్యాయి. . 62% హెూటల్స్, గడువుతీరిన పాడైపోయిన కుళ్లిన ఆహారాన్ని కస్టమర్లకు వడ్డిస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది. బిర్యానీ శాంపిల్స్‌లో ప్రమాదకరమైన కలర్స్ వాడుతున్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ బిర్యానీ ప్రతిష్ట దెబ్బతీసేలా హెూటల్స్ నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సర్వేతో జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం అలర్ట్ అయింది. హెూటల్స్ రెస్టారెంట్లలో మార్పు వచ్చేవరకు నిరంతరం డ్రైవ్ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరో నెల రోజుల వరకు సిటీలో ఫుడ్ సేఫ్టీ మెరుపు దాడులు కొనసాగనున్నాయి.

# సీఎం కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. ఇవాళ(శుక్రవారం) బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా" అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. రేపు(శనివారం) రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.'రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది" అని కిషన్ రెడ్డి విమర్శించారు.

## నేడు మియాపూర్ గుర్నాథం చెరువు సుందరీకరణ పనులకు పీఏసీ చైర్మన్ గాంధీ శంకుస్థాపన



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) :హా మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరికరణ పనులకు నేడు మధ్యాహ్నం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. మల్లిగవాడ్ మల్లిగవాడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్నహాగుర్నాథంహా చెరువును సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతాంమని ఎమ్మెల్యే అరికపాడి గాంధీ ఓ ప్రకటనలో హాతెలిపారు.కాగా ఈ శంకుస్తాపన కార్యక్రమానికి హామియాపూర్ డివిజన్ నాయకులు,కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కోరారు..

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసిన ఎస్సై సృజన్ కుమార్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) అనుమతులు తేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టాక్టర్ పట్టుకొని డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.దేవరుప్పుల మండలంలో పెద్దమదూర్ గ్రామంలో శుక్రవారం అక్రమంగా చెరువు నుండి ఇసుక తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. అట్టి ట్రాక్టర్ ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి డైవర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా అనుమతులేని అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమగ్ర కులగణన సర్వేను విజయవంతం చేసుకుందాం

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 15: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కులగణనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బీసీ కులాల, వివిధ పార్టీ నాయకుల సమక్షంలో బీసీ సమగ్ర కుల గణన చైతన్య వాల్ పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయినా ఏ పార్టీ కూడా సమగ్ర కులగణన చేయలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మేము తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించడం జరిగింది. దానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కులాలు, బీసీ సంఘాలు ఐక్యతగా నిలబడి కులగణన సాధించుకోవడం కోసం రిజర్వేషన్లను సాధించుకోవడం కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులగణన హామీని నెరవేర్చాలని చెప్పి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గల్లీ నుండి ఢిల్లీ దాకా అనేక రకాల ఆందోళన కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు చేసి ప్రభుత్వాన్ని ఒప్పించి సమగ్ర కులగణన చేయడానికి జీవో నెంబర్ 18 ని తీసుకురావడం జరిగింది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన జరుగుతున్నది కాబట్టి అన్ని కులాలు సహకరించి మన కులం యొక్క పేరును కచ్చితంగా చెప్పి మనం కులం యొక్క గౌరవాన్ని, అస్తిత్వాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కులగణన జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ లోని 136 కులాలు విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, సామాజికపరంగా, రాజకీయపరంగా, అన్ని రంగాలలో అవకాశాలు దొరకడం జరుగుతుంది కాబట్టి ఇంతవరకు రాజకీయ ప్రాతినిధ్యం లేని కులాలు కూడా రాజకీయ ప్రాతినిధ్యం లభించడం జరుగుతుంది. అదే విధంగా ప్రతి కులానికి కూడా వారి యొక్క జనాభా దామాష ప్రకారం బడ్జెట్ కేటాయించడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అనేక రకాల సంక్షేమ పథకాలలో అన్ని కులాలకు కూడా అవకాశాలు కూడా దొరకడం జరుగుతుంది. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సమగ్ర కులగణనను విజయవంతం చేసి మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, బ్రహ్మం, ముద్దంగుల యాదగిరి, ఎల్సోజు చంటి, కటకం వెంకటేశ్వర్లు, పులుసు వెంకటనారాయణ, పులుసు వెంకన్న, కటకం సూరయ్య, అంబటి రాములు, పెండెం మసూదన్,అక్కినపల్లి రాములు, ఆనగందుల సంజీవ, ఎండి రఫిక్, కొండా రవి, గోపగాని రమేష్, కోరుకొప్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి, పోతురాజు పునః ప్రతిష్ట, హెూమం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



దేవర్పుల (నమస్తే హైదరాబాద్) : దేవర్పుల మండల పరిధిలోని పెద్దమడూరు గ్రామంలో 17- 11-2024 ఆదివారం రోజున శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆర్థిక సహాయంతో గౌడ గ్రామ పెద్ద గుంటి చిన్న గుంటి గౌడ పెద్దమనుషుల సహకారంతో పురోహితులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో జరిగే శ్రీ కంఠమహేశ్వర స్వామి, పోతురాజుల పునః ప్రతిష్టాపన,మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి గౌడ సామాజిక వర్గం మరియు గ్రామ ప్రజలు ప్రముఖులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించాలని పెద్ద మడూరు గ్రామ గౌడ యువసేన సభ్యులు కోరారు.

# ఉర్స్ ఉత్సవాల్లో పాల్గొన్న వజ్రేష్ యాదవ్

ఘట్కేసర్ నవంబర్ 15 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, అవుసాపూర్ గ్రామంలో షానుర్ బాబా దర్గాలో ఉర్స్‌ఉత్సవాల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మొహమ్మద్ ముజీబ్ ఉద్దీన్ (హజ్ కమిటీ మెంబర్ ) పాల్గొని దర్గాలో చాదర్ సమర్పించారు.

వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అవుషాపూర్ దర్గాకి రావడం చాలా ఆనందంగా ఉందని, ప్రజలకు అంతా మంచి జరగాలని, ఉర్స్ చేస్తున్న వారందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో, అవుషాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సల్మాన్ ఖాన్, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ వైస్ ప్రెసిడెంట్ షేక్ వాజిద్, కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ మండల ప్రెసిడెంట్ కర్రె రాజేష్, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల



మహేష్ గౌడ్, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, టిపిసిసి మేడ్చల్ డిస్ట్రిక్ట్ మైనార్టీ అధ్యక్షుడు ఎంఏ రెహమాన్, కాంగ్రెస్



పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ మైనార్టీ ప్రెసిడెంట్ మీర్జా ఫరూక్ బేగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖయ్యూం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమల హిల్స్

**సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి నా మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరీ జనార్ధన్**

నమస్తే హైదరాబాద్ : తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల హిల్స్ సాయిబాబా గుడిలో ఈరోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమల హిల్స్ లో సాయిబాబా గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్ మరియు తిరుమల హిల్స్ కాలనీ కమిటీ సభ్యులు అధ్యక్షుడు బొల్లికొండ రాజమల్లు, హీరు నాయక్, అశోక్ రెడ్డి, నాగరాజు, సురేష్ సత్యం ,నాగేష్ ,వెంకటేశ్వర్లు మరియు ఆలయ అర్చకులు వంచునూరి కిరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక పూజల్లో పాల్గొన్న తిరుమలగిరి మండల్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు..



నమస్తే హైదరాబాద్ :, తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని తిరుమల హిల్స్ సాయిబాబా గుడి లోకార్తిక పౌర్ణమి సందర్భంగా వేడుకల్లో తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్శాగంటి అనసూయ రాములు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కిరణ్ అయ్యా గారు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు. ఈ వేడుకల్లో భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లాగచర్ల ఘటనలో కలెక్టర్ గారిపై దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నమస్తే హైదరాబాద్ :,
ప్రభుత్వ హయాంలో ఖమ్మం నడి బొడ్డున మిర్చి రైతులకు బేడీలు వేసినప్పుడు హరీష్ రావు,%ఖు=% ఎక్కడున్నారని ప్రశ్న
%దీ=హా% అంటే భారత రౌడీల సమితిగా మరిందంటూ ఫైర్
.అధికారులపై దాడికి కారణమైన బిఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి గారి సొంత నియోజకవర్గంలో అలజడులు సృష్టించాలనే ఏకైక లక్ష్యంతో %దీ=హా% పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగుతూ ఏకంగా %ఙూూ% అధికారుల పైనే దాడులు చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్ విమర్శలు గుప్పించారు.పరిశ్రమలు తీసుకొస్తే స్థానికంగా అభివృద్ధి జరుగుతుందనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలను ఎలాగైనా అడ్డుకోవాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏకంగా అధికారుల పైనే దాడులకు దిగడం అత్యంత హేయమైన చర్య అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.అధికారం పోయిందన్న అక్కసుతో మతి భ్రమించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. %దీ=హా% అంటే భారత రౌడీల సమితిగా మారిపోయిందంటూ ఎద్దేవా చేశారు.గత %దీ=హా% ప్రభుత్వ హయాంలో ఖమ్మం నగరంలో మిర్చి రైతులకు బేడీలు వేసినప్పుడు హరీష్ రావు ,%ఖు=% ఎక్కడున్నరని ప్రశ్నించారు... ఎన్నికలప్పుడు రైతులను రెచ్చగొట్టి వాళ్ళు ఓట్లను దండుకోవడంలో బిఆర్ఎస్ నాయకులను మించినోళు లేరని ఈ సందర్భంగా విమర్శించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న అధికారుల పైన దాడులు చేయించి ప్రజాస్వామ్యాన్ని %దీ=హా% పార్టీ ఖూనీ



చేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రైతుల గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడితే దయ్యాలు,వేదాలు వల్లించినట్లు ఉంటుందని తెలియజేశారు.అధికారుల మీద దాడి ఘటనలో పాల్గొన్న వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన కోరడం జరిగింది.

# మున్సిపల్ పారిశుద్ధ కార్మికులే ప్రత్యక్ష దైవాలు.దుస్తుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్.




నమస్తే హైదరాబాద్ :
కార్తీక మాస కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో 10 26 25 28 వార్డులోని మున్సిపల్ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రత్యక్ష దైవాలని వారి వల్లే పట్టణం పరిశుభ్రంగా ఉన్నదని అన్నారు. మున్సిపల్ కార్మికులను ప్రజలు నాయకులు ఉద్యోగులు గౌరవప్రదంగా మెలగాలని అన్నారు. పట్టణ ప్రజల పరిశుభ్రత ఆరోగ్యం కాపాడే క్రమంలో వారి పాత్ర చాలా కీలకమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులను సిబ్బందిని తక్కువ చేసి చూడరాదని అన్నారు. మున్సిపల్ కార్మికులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇప్పించిన ఘనత నాటి కాంగ్రెస్ ప్రభుత్వాని దని అన్నారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా చేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని మున్సిపల్ కార్మికులతో సిబ్బందితోనే పట్టణ అభివృద్ధి సాధ్యమని పట్టణ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహా, వార్డు పెద్దలు మాటూరి బాలేశ్వర్, పలుగుల ఆగేశ్వరరావు, నాయకులు రత్న రాజశేఖర్, బింగి నరేష్, పాలడుగు శేఖర్, భూపాల్ రెడ్డి, మున్సిపల్ జవాన్ శ్రీధర్, లైన్మెన్ విజయ్, మున్సిపల్ ఆటో కార్మికులు, పారిశుద్ధ సిబ్బంది శంకర్ నాయక్, కొండయ్య, రాములు నాయక్, శంకర్, ప్రవీణ్, మహిళా కార్మికులు సునీత ,ఎల్లమ్మ, యాదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజ లు దీపారాధన నిర్వహించిన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్





నమస్తే హైదరాబాద్ :
కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమలగిరి మండలం గుండేపూరి గ్రామం లో శివాలయం గుడి లో ప్రత్యేక పూజలు దీపారాధన నిర్వహించిన మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్లి వారి కుటుంబ సభ్యులు కార్తిక పౌర్ణమి సందర్భంగా తిరుమలగిరి మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు . వారి వెంట తిరుమలగిరి మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ గూగులోతు భాస్కర్ నాయక్,సంత్ సేవాలాల్ మండల కమిటీ అధ్యక్షులు బానోతు రాములు నాయక్, అన్నమయ్య బైక్ మెకానిక్ గొడుగు సతీష్ లు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో



11/15/2024, 12:48



నమస్తే హైదరాబాద్ :
మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మండల అభివృద్ధి అధికారి రాములు నాయక్ నిరంతరం గ్రామాలలో తిరుగుతూ పర్యవేక్షిస్తున్నారు ఈరోజు ఆత్మకూర్ గ్రామ పంచాయతీ పరిధి 0043 బ్లాక్ లో నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు . మీరు వెంట సర్వే సూపర్ వైజర్ సంతోష్ కుమార్, ఎనిమిరేటర్లు , పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి' పనులకు కసరత్తు

ఉపాధిహామీ పనులు గ్రామీణ ప్రాంతాల్లోని వలసలకు అడ్డుకట్ట వేస్తున్నాయి. ఉన్న ఊళ్లోనే ఉపాధి పొందే వీలు కలుగుతోంది. వ్యవసాయ కూలీలు, మహిళలకు ఉపాధిహామీ పనులతో ఆర్థిక వెసులుబాటు చేకూరుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2 లక్షల 677 మంది కూలీలకు ఉపాధి పని లభిస్తోంది. ఇందుకోసం అధికారులు ప్రతీ సంవత్సరం గ్రామ సభలు నిర్వహించి లేబర్ బడ్జెట్ను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా 2025 - 2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనుల రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. ఈ నెల చివరిలోగా ఉపాధిహామీ యాక్షన్ ప్లాన్ పూర్తి చేయనున్నారు. వచ్చే సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టబోయే పనులు గుర్తించడంతో కార్మిక బడ్జెట్ను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు రూపొందిస్తున్నారు. ఇందుకోసం గ్రామాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి కూలీలతో గ్రామసభలు నిర్వహించి స్థానికంగా జీవనోపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులను గుర్తిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించచడంపై దృష్టి పెట్టారు.

# సినిమా



## మాస్టర్ ప్లాన్ మాములుగా లేదుగా..



అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిన 'పుష్ప 2' సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు కూడా అంతే ఘనంగా జరుగుతున్నాయి. డిసెంబర్ 5న ఈ పాన్ ఇండియా సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో ఈ చిత్రానికి సంబంధించి చిత్ర బృందం భారీ ప్రమోషన్‌ను ప్లాన్ చేసింది. ముఖ్యంగా 'పుష్ప 2' సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. . అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న కొద్దీ ప్రచార జోరు కూడా పెరుగుతోంది. 'మైత్రి మూవీ మేకర్స్' సంస్థ 'పుష్ప 2' చిత్రాన్ని నిర్మించింది . లావిష్ గా పేరు తెచ్చుకున్న ఈ సంస్థ ఇప్పుడు 'పుష్ప 2' సినిమాని అట్టహాసంగా ప్రమోట్ చేసేందుకు రెడీ అవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేసే సమయం వచ్చింది. కేవలం సోషల్ మీడియాలో ట్రైలర్‌ను విడుదల చేయడం లేదు. బిహార్ లోని పాట్నాలో భారీ వేదికను నిర్మించి వేలాది మంది అభిమానుల సమక్షంలో నవంబర్ 17న పుష్ప 2 ట్రైలర్ ను విడుదల చేయనున్నారు. కాగా, ట్రైలర్‌ను విడుదల చేసేందుకు 'పుష్ప 2' టీమ్ బిహార్‌ను ఎంచుకోవడం మాస్టర్ ప్లాన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ సినిమా సౌత్ ఇండియాలో మంచి కలెక్షన్స్ రాబట్టడం ఖాయం. అదేవిధంగా నార్త్ ఇండియాలో కూడా ఈ సినిమా మంచి కలెక్షన్లు సాధించాలి కాబట్టి అక్కడ కూడా ప్రమోషన్ బాగా జరగాలి. అందుకే బిహార్‌ను ఎంచుకున్నారు.ఇక 2021లో విడుదలైన 'పుష్ప' చిత్రం నార్త్‌లో ఘన విజయం సాధించింది. ముఖ్యంగా బిహార్‌లో 'పుష్ప' సినిమాకు బ్రహ్మరథం పట్టారు. పుష్ప రాజ్ అనే ఊర మాస్ క్యారెక్టర్‌ను బిహార్ ఆడియన్స్ బాగా ఓన్ చేసుకున్నారు. అప్పట్లో పుష్ప ను ఇమిటేట్ చేస్తూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున రీల్స్, వీడియోలు చేశారు. ఇటీవల 'పుష్ప 2' టైటిల్ సాంగ్ రిలీజవ్వగా దానిపైనా బిహారి యూత్ రీల్స్ చేసింది. బిహార్ సరిహద్దు రాష్ట్రం యూపీలోనూ 'పుష్ప'కు మంచి క్రేజ్ ఉంది. 2022 యూపీ ఎలక్షన్స్ సందర్భంగా 'పుష్ప'లోని శ్రీవల్లి సాంగ్ బాగా వినిపించింది. ఇక కాంగ్రెస్ పార్టీ శ్రీవల్లి ట్యూన్‌ను కాపీ చేసి 'తూ హై గజాబ్ యూపీ.. తేరి కసం యూపీ' అంటూ లిరిక్స్ మార్చి పాటను ప్రచారానికి వాడుకుంది. ఇలా చెప్పుకుంటే బిహార్, యూపీలో పుష్ప క్రేజ్ ఊహించని రేజ్ లో ఉంది. ఈ క్రమంలో ప్రస్తుతం పాన్ ఇండియా మార్కెట్‌ను టార్గెట్ చేసిన 'పుష్ప 2' టీమ్ బిహార్ రాజధాని పాట్నాలో ట్రైలర్ రిలీజ్ చేయడం ద్వారా మంచి మైలేజ్ సాధించవచ్చని, భారీ ఓపెనింగ్స్ తెచ్చుకోవచ్చని అంచనా వేస్తోంది.



## మీకెప్పుడైనా సడెన్‌గా నిలబడినప్పుడు కళ్లు తిరిగినట్లు అనిపించిందా?



కొందరికి అకస్మాత్తుగా లేచి నిల్చున్నప్పుడు స్పృహ కోల్పోవడం లేదా కళ్లు తిరిగినట్లు అనిపిస్తుంది. ఇది 65 ఏళ్లు పైబడిన వారిలో సాధారణం. వయసు పెరిగే కొద్దీ రక్తనాళాలు బలహీనపడటమే దీనికి కారణం. రక్త నాళాలు బలహీనంగా ఉండటం వల్ల మెదడు కణాలకు తగినంత ఆక్సిజన్‌ను అందదు. దీనివల్ల తలతిరగడం, మూర్ఛ రావడం జరుగుతుంది. నిలబడి నప్పుడు మైకము రావడానికి ఈ కింది కారణాలు కారణం అవుతాయి. అవేంటో తెలుసుకోండిమీరు నిలబడి ఉన్నప్పుడు, కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు, గుండె శరీరం చుట్టూ రక్తాన్ని పంప్ చేయడానికి కష్టపడుతుంది. అంటే మీరు ఒక స్థానం నుండి మరొక స్థానానికి మారినప్పుడు మీ రక్తపోటు సహజంగా మారుతుంది. దీనిని హెూమియోస్టాసిస్ అంటారు. ఇది శరీర వ్యవస్థలు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. మీరు అకస్మాత్తుగా పొజిషన్ మార్చినప్పుడు, మెదడు చిన్న షాక్‌కు గురవుతుంది. ఇది కొన్ని సెకన్ల పాటు మీ మెదడుకు రక్తం సరఫరా కాకుండా ఆపుతుంది. ఇది కొన్నిసార్లు ఒక నిమిషం పాటు కూడా ఉంటుంది. ఇది మీ రక్తపోటు హెచ్చుతగ్గులకు కారణమవుతుంది. ఫలితంగా మైకం కమ్మినట్లు అనిపిస్తుంది. నిలబడి ఉన్నప్పుడు తరచుగా తల తిరగడం అనిపిస్తే, మీ శరీరాన్ని తిరిగి సమతుల్యం చేసుకోవడానికి కొన్ని నిమిషాలు సమయం ఇవ్వాలి. ఇలా చేయడానికి, మీరు గోడ లేదా కిటికీ ఏదైనా ఒక ఆధారం పట్టుకుని నిల్చోవచ్చు. లేదంటే కాసేపు కూర్చోండి. మంచం మీద నుంచి లేవగానే తల తిరగడం అనిపిస్తే, లేవడానికి ముందు ఒక గ్లాసు నీళ్ళు తీసుకున్నా సరిపోతుంది. ఇది శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

డీహైడ్రేషన్:మీరు పగటిపూట తగినంత నీరు త్రాగకపోయినా, వేడి ప్రదేశాలలో ఉన్నా శరీరం వేడెక్కుతుంది. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉష్ణోగ్రత పెరగడంతో, మీ రక్తపోటు తగ్గడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా మైకము సంభవించవచ్చు. అందువల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం చాలా అవసరం. దీనివల్ల తలతిరగడం, మూర్ఛను నివారించవచ్చు.వ్యాయామం

మీరు వ్యాయామం చేసినప్పుడు, కండరాల ద్వారా గుండెకు రక్త ప్రసరణ పెరుగుతుంది. వ్యాయామం చేసిన తర్వాత రక్త ప్రసరణ స్థిరీకరించడానికి సమయం పడుతుంది. దీనివల్ల వ్యాయామం చేసిన తర్వాత కొందరికి కళ్లు తిరగడం జరుగుతుంది. ఒక్కరోజులో ఎక్కువ వ్యాయామం చేసినా కళ్లు తిరగడం, వికారం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి వ్యాయామానికి ముందు, ఆ తర్వాత ఎక్కువ నీరు తాగాలి. మధ్యమధ్యలో కొంచెం నీరు తాగుతూ ఉండాలి. మద్యపానం: ఆల్కహాల్ మీ రక్త నాళాలను దెబ్బతీస్తుంది. వాటి పని తీరును తగ్గిస్తుంది. దీని కారణంగా రక్త ప్రసరణ దెబ్బతిని, రక్తపోటు వంటి మరెన్నో సమస్యలకు కారణం అవుతుంది. ఫలితంగా మీరు నిలబడి ఉన్నప్పుడు కొద్దిగా తల తిరుగుతున్నట్లు అనిపించవచ్చు. రోజూ మద్యం సేవించడం వల్ల మీ రక్తప్రసరణపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందువల్ల ఆల్కహాల్ తాగడం పూర్తిగా మానేయడం మంచిది.

## ప్రతి గంటకు రూ.225 కోట్ల ట్యాక్స్ వసూలు!




దేశంలోని పన్ను చెల్లింపుదారులందరూ తమ బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరం పన్ను చెల్లింపుదారులు పన్నులు చెల్లించే విషయంలో నిరంతరం రికార్డులు సృష్టిస్తున్నారు. లెక్కల విషయానికొస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 224 రోజుల్లో ప్రతి గంటకు సగటున 225 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. అలా ఆ 7 నెలల 10 రోజుల్లో 12 లక్షల కోట్లకు పైగా పన్ను జమ అయింది. ఇందులో రూ.5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ.6.50 లక్షల కోట్లకు పైగా నాన్-కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వ ఖజానాలో ఎన్ని రూపాయలు జమ అయ్యాయో తెలుసుకుందాం?ఈ ఏడాది పన్ను వసూళ్లు 15 శాతానికి పైగా పెరిగాయి:

ఈ సంవత్సరం ఏప్రిల్ 1, నవంబర్ 10 మధ్య, భారతదేశంలో నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15.41 శాతం పెరిగాయి. అంటే, ఇది 12.11 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (%జదీఱ%) అందించిన సమాచారం ప్రకారం, ఇందులో నికర కార్పొరేట్ పన్ను రూ. 5.10 లక్షల కోట్లు. అలాగే నాన్-కార్పొరేట్ పన్ను రూ. 6.62 లక్షల కోట్లు. అంటే వ్యక్తులు, %ఎఖఖీ%లు, సంస్థలు చెల్లించే పన్నులు ఉన్నాయి. గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి.

ఎంత వాపసు ప్రకటించారు?

ఈ కాలంలో రూ.2.92 లక్షల కోట్ల రీఫండ్‌లను ప్రకటించారు. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్-కార్పొరేట్, ఇతర పన్నులతో కలిపి) దాదాపు రూ. 12.11 లక్షల కోట్లు. 10.49 లక్షల కోట్లు అంటే గత ఆర్థిక సంవత్సరం కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 22.12 లక్షల కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ.

2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం మొత్తం పన్ను ఆదాయాన్ని రూ.34.4 లక్షల కోట్లకు ప్రభుత్వం సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా కంటే దాదాపు 1 లక్ష కోట్ల రూపాయలు ఎక్కువ. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను రూపొందించింది.

పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదల, కార్పొరేట్ పన్నులో 10.5 శాతం పెరుగుదల, కస్టమ్స్ సుంకంలో 8.7 శాతం పెరుగుదల ద్వారా మద్దతునిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాలతో పోలిస్తే %+ూ% వసూళ్ల లక్ష్యం 11 శాతం పెరిగి రూ.10.6 లక్షల కోట్లకు చేరుకుంది.

## భారత్ ప్రాక్టీస్ సెషన్‌లో ఫన్నీ సీన్.



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో తలపడేందుకు టీమిండియా ఆటగాళ్లు చాలా ప్రాక్టీస్ చేస్తున్నారు. నవంబర్ 22 నుంచి ప్రారంభమయ్యే పెర్త్ టెస్టుకు ముందు ఆటగాళ్లందరూ నెట్స్‌లో చెమటలు చిందిస్తున్నారు. అయితే ప్రాక్టీస్ సెషన్లో సరదా సంఘటన చోటుచేసుకుంది. జస్ప్రీత్ బుమ్రా మరియు రిషబ్ పంత్ మధ్య ఓ ఫన్నీ సంఘటన చోటుచేసుకుంది. డబ్ల్యూఏసీఏ స్టేడియంలో వీరిద్దరి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ సందర్భంగా 100 డాలర్లు అంటే దాదాపు 8 వేల రూపాయల పందెం కూడా పెట్టారు. పెర్త్‌లో ఏం జరిగిందంటే?పెర్త్‌లో బౌన్స్ , పేస్‌ను అర్థం చేసుకోవడానికి టీమ్ ఇండియా ప్రతిరోజూ గంటల తరబడి కష్టపడుతుంది. దీనికి సంబంధించి ఆటగాళ్లంతా గంటల తరబడి బ్యాటింగ్, బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారు. అయితే ఈరోజు ప్రాక్టిస్ మ్యాచ్లో బుమ్రా, పంత్‌లు అందుకు భిన్నంగా ప్రయత్నించారు. బుమ్రా చేతిలో బ్యాట్ పట్టుకుని కనిపించగా రిషబ్ పంత్ అతనికి బౌలింగ్ చేశాడు. బుమ్రా సులువుగా ఆడే విధంగా కొన్ని బంతులను పంత్ వేశాడు. ఆ తర్వాత బౌన్సర్ వేసి అవుట్ చేశాడు. దీని తర్వాత, పంత్ కెమెరా వైపు చూస్తూ అభిమానులతో, 'నేను జస్ప్రీత్ బుమ్రాను బౌల్డ్ చేసాను, అతన్ని నెట్స్‌లో అవుట్ చేసి వికెట్ తీసుకున్నాను' అని చెప్పాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..